VISALAANDHRA Phone No. 75301 ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

సంపుటి 27 సంచిక 24 | విజయవాడ 27—5—1977 శుక్రవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	మనీఆర్డర్ద్వారా	రోజువారీ పద్ధతిలో
నెల్లూరు	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును.

రాయదుర్గంలో భారీ వర్షాలు : గోడ కూలి బాలుని మృతి

హైదరాబాద్, మే 26

అనంతపురంజిల్లాలోని రాయదుర్గంలో గత రాత్రి కురిసిన భారీ వర్షాల వల్ల పోట్లకుంట ప్రాంతంలో ఒక గోడ కూలి 12 సంవత్సరాల బాలుడు యం. నారాయణ మరణించాడు.

అన్ని చెరువులు పొంగి పొర్లుతున్నాయి. గోవిందాపి, ముదువర్ చెరువులకు గండ్లు పడ్డాయి.

సంక్షిప్తవార్తలు

షేక్స్పియర్ పునర్దర్శనం

పెకింగ్, మే 26 : చైనా పదేళ్ళక్రితం సాంస్కృతిక విప్లవ కాలంలో మరుగున పడిన షేక్స్పియర్ రచనలపై విపరీతం తొంగిచినట్లు "పీపుల్స్ డైలీ" తెలిపింది కొత్తగా చైనా బాసలో అయన రచనల ప్రచురిస్తున్నారు.

టిటోకు జన్మదినం

బెల్గ్రేడ్ : యుగోస్లావియా అధ్యక్షుడు నిన్న యిక్కడ 85 వ జన్మదినోత్సవం జరుపుకున్నారు. పార్టీ నాయకుడిగా 40 ఎళ్ళు గడిచిన ఉత్సవం కూడా జరిగింది. జనవరి మండి ప్రారంభమైన ఈ ఉత్సవాలు ముగింపు వందర్సంగా గత రాత్రి యిక్కడ జరిగిన వళకు 60 వేల మంది హాజరయ్యారు

మళ్ళీ మంత్రిగా డయాన్

టెల్ అవీవ్ : ఇజ్రాయిల్ నూతన ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా ఉండేందుకు మాజీ రక్షణ మంత్రి మోషే డయాన్ అంగీకరించారు. అయన వయస్సు 62 లేబర్ పార్టీ వాయకులు. 1967 74 రక్షణమంత్రి. గతవలి పార్వతిక ఎన్నికల్లో ఓడిపోయారు.

క్యూబాకు బెదిరింపు

వాషింగ్టన్ : ఇతియోపియాకు క్యూబా తన సైనిక దళాలను పంపడాని అమెరికా అధ్యక్షుడితో ప్రతినిధి విన్న బెదిరించారు. ఈ విషయమై క్యూబా వాయకులతో తర్వ జరుపు తాము సిద్ధమేనన్నారు.

లక్ష్యంలేని బతుకు

వాషింగ్టన్ : అధ్యక్షపదవికి రాజీనామా చేసిన శమానక అనుభవం తర్వాత తనది "లక్ష్యంలేనిబతుకు" అయిందని మాజీ అధ్యక్షుడు నిక్సన్ గతరాత్రి టెలివిజన్ ఇంటర్వ్యూలో చెప్పారు.

అమెరికా తిరస్కృతి

వాషింగ్టన్ : ఆక్రమిత ప్రాంతాల నుండి ఇజ్రాయిల్ ఉపసంహరణకు రెండు దశల పథకాన్ని అమెరికా రూపొందించిందని ఇజ్రాయిల్ పత్రికల్లో వచ్చిన వార్త లను అధ్యక్షుడు కార్టర్ ప్రతినిధి నిరాకరించారు.

మూవె నిషేధం లేదు

వాషింగ్టన్ : ఇజ్రాయిల్తో వ్యవహరించడంలో అమెరికాపై మరో మూవె విషేధం విధిస్తామని అరబ్లు బెదిరించబోవడం లేదని సౌదీ అరేబియా యువరాజు ఫాహద్తో తర్వాత అనంతరం అధ్యక్షుడు కార్టర్ చెప్పారు.

మంచినీటికై యువకుని ఆత్మహననం

బాలాజీ (బొంగాబాద్ జిల్లా), మే 26

బాలాజీ గ్రామం తీవ్రంగా ఎదుర్కొంటున్న మంచినీటి కొరతను తక్షణమే పరిష్కరించడంలో బాటుగా ఆ గ్రామం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడానికి 30 సంవత్సరాలమధ్యవయస్కుడైన జీవన్ లాల్ పత్రి అనే వ్యక్తి నిన్న ఆత్మహననం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

తన మెమొరాండంలోని కోర్కెలను తీర్చాలని కోరుతూ గ్రామపంచాయితీ మొదలుకొని ముఖ్యమంత్రివరకు అన్నిరకాల వ్యక్తులకు పత్రి తన మెమొరాండాన్ని పంపాడు. అయితే, పెట్టిన గడువుకు ముందుగానే దాదాపు ఉదయం 11 గంటలకు అయన ఆత్మహననం చేసుకున్నారు.

తమకు పత్రి పంపిన మెమొరాండం అందిన నాటినుండి అంటే ఈనెల్ప్రారంభం నుండే అయనను కలుగొనడానికి తాము ప్రయత్నిస్తున్నామని నిన్న సాయంత్రం ఆ ప్రాంతాన్ని సందర్శించిన పత్రికల వారికి పోలీసులు తెలిపారు.

అయితే పత్రి రహస్యంగా వుంటున్నాడని పోలీసులు తెలిపారు.

గ్రామానికి ఒక కిలోమీటరు దూరంలో గల వెంకు కొండలో పత్రి దాగివున్నట్లు మిన్నరాత్రి పోలీసులకు సమాచారం అందింది. వెంటనే ఇద్దరు కానిస్టేబుల్స్ మామూలు దుస్తుల్లో ఆ ప్రాంతానికి పంపారు వున్నారు.

పత్రి తన పై ఆధారపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకున్నట్లు తెలుస్తున్నది వెంటనే పత్రి కానిస్టేబుల్ వద్దకు పరుగెత్తుకుంటూ వచ్చాడు. అయితే, మంటలు ఆర్పడానికి పత్రి, కానిస్టేబుల్ చేసిన ప్రయత్నాలు నిష్ఫలమయ్యాయి

వెంటనే అయనను బొంగాబాద్లోని ప్రభుత్వ ఆస్పత్రికి హుటాహుటిన తరలించారు. అక్కడ దాదాపు సాయంత్రం 5 గంటలకు అయన మరణించినట్లుపోలీసులు తెలిపారు. 70 శాతంపైగా అయన శరీరం కాలిపోయినందున వైద్యసాయంవల్ల అయన్ను రక్షించడానికి పార్యంకాలేదు.

బాలాజీ పోలీసులు ఈ కేసును ఆత్మహత్య క్రింద నమోదు చేశారు.

పత్రిని అస్పత్రికి తీసుకెళ్ళిన కొద్ది సేపటికి బొంగాబాద్ జిల్లా పరిషత్ అధికారులు ఆ గ్రామానికి మంచినీరు సరఫరా చేసినట్లు తెలుస్తున్నది.

దాదాపు రెండువారాలుగా బాలాజీ గ్రామం మంచినీటి కొరతను తీవ్రంగా ఎదుర్కొంటోంది. టాంకర్లద్వారా మంచినీరు సరఫరా చేయాలని ఆ గ్రామస్థులు ఒత్తిడి చేస్తూనే వున్నారు.

జయప్రకాశ్‌కు డయాలిసిస్‌యంత్రం

బొంబాయి, మే 26

శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు యింటి వద్దనే డయాలిసిస్ చేయడానికి వీలుగా న్యూఢిల్లీనుండి దక్షిణబొంబాయిలోని జయప్రకాశ్ నివాసగృహానికి ఒక డైలైజర్ తీసుకు వచ్చారు

డయాలిసిస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (న్యూఢిల్లీ) వైద్యబృందం యీ డయాలిసిస్‌యంత్రాన్ని తెప్పించింది జయప్రకాశ్ తరచు న్యూఢిల్లీ వస్తున్నందున, ఆయనకు డయాలిసిస్ చేసే నిమిత్తం యీ యంత్రాన్ని పైసంస్థ తెప్పించింది.

శ్రీ రామ్‌నాథ్ గోయంకా సూచన మేరకు ఆ సంస్థ కార్యవర్గసభ్యుడు అ యంత్రాన్ని బొంబాయి తరలించాలని నిర్ణయించాడు.

నెఫ్రాలజిస్టు డాక్టర్ రమేష్ కన్నా, సర్జన్ జె కె జైన్ యంత్రాన్ని బొంబాయి తెచ్చారు

అమెరికాలోని సియాటిల్‌లో శస్త్రచికిత్స చేయించుకుని ఇటీవల భారత్ వచ్చిన జె పి కి రోజు విడిచి రోజు డయాలిసిస్ చేయాలి.

అమెరికా నూతన రాయబారి నియామక పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, మే 26

అమెరికా నూతన రాయబారి డాక్టర్ రాబర్ట్ గోహన్ నేడు తమ నియామక పత్రాలను రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డికి సమర్పిస్తూ రెండు దేశాల మధ్య భవిష్యత్తు సంబంధాలు ఆశాజనకంగా వుండగలవనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

నియామక పత్రాలను శ్రీ కరిస్తూ డాక్టర్ గోహన్ నిర్వహించవలసిన కర్తవ్యాలు అనేకం వున్నాయన్నారు శ్రీ జెట్టి అన్నాడు అయన చేతిలోనున్న కొన్ని బాధ్యతల సందర్భంగా కష్టతరమైన సన్నివేశాలు కూడా ఎదురవుతే వుంటుందని శ్రీ జెట్టి అన్నారు. పరస్పర విశ్వాసం సమానత్వ ప్రాతిపదికపై మాత్రమే దేశాలమధ్య చిరకాలం వుండే ఒప్పందాలు చేసుకోవటం పార్యం అవుతుందన్నారు.

భారత దేశాన్ని అమెరికాకు వివరించి చెప్పగల స్థోమతు డాక్టర్ గోహన్‌కున్నదనే ఆశాభావాన్ని శ్రీ జెట్టి వ్యక్తం చేశారు. అమెరికా అంతర్జాతీయ విధానాలపట్ల భారత వైఖరిని స్పష్టంగా తమ ప్రభుత్వానికి అయన తెలియ చేయగలరన్న భావాన్ని ప్రకటించారు.

పాత రాజకీయ పోటీలనుండి ప్రకటన దృష్టి ఇంపనం, సమదాలు, అహంకారం వంటి అంతర్జాతీయ సమస్యల వైపు మళ్ళీ తున్నదని గోహన్ అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడంలో భారతదేశంపురాత్ముమైనపాత్రను నిర్వహించ గలదనే విశ్వాసాన్ని గోహన్ వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ కార్యవర్గంలో శ్రీ సుబ్రహ్మణ్యం, మీర్ ఖాశింలకు స్థానం

న్యూఢిల్లీ, మే 26

కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులుగా కేంద్ర మాజీమంత్రులు శ్రీ పి. సుబ్రహ్మణ్యం, శ్రీ సయ్యద్ మీర్‌ఖాశింలను కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు నామినేట్ చేశారు.

గతంలో శ్రీ మీర్‌ఖాశిం పేరుమ్రత్యేక ఆహ్వానితుల జాబితాలో చేర్చారు.

మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ మ ఎ. ఐ. సి. సి. కోశాధికారిగా నియమించారు.

పదేళ్ళలో నిరుద్యోగాన్ని నిర్మూలిస్తామని శ్రీ మొరార్జీ

న్యూ ఢిల్లీ, మే 26

వచ్చే పదేళ్ళలో నిరుద్యోగంనిర్మూలించడానికి కృత నిశ్చయంతో ఉన్నామని, మన ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మలంటి వ్యవసాయోత్పత్తి పెంపుకై సాధ్యమైనన్ని అవకాశాలుకల్పిస్తామని ప్రధాని శ్రీమొరార్జీ దేశాయ్ నేడిక్కడ అన్నారు.

ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ప్రారంభ సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగించారు.

"నగరాల్లో ఉండే జనం గ్రామాలకోసం పడుగులెత్తే విధంగా గ్రామీణ పరిస్థితులు మెరుగుచేస్తాం"అని నన్నుఆదుకోవ చెప్పారు. అయితే కేంద్రంలోని ప్రభుత్వం తీరులోనే నడిచే రాష్ట్ర ప్రభుత్వాలున్నపుడే ఇది సాధ్యమవుతుందన్నారు.

అసెంబ్లీ అరడు కొత్తగా ఎన్నికల నిర్వహణఅనివార్యిస్తూ ఇంతకంటే రాజ్యాంగ బద్ధమైన తర్క మరొకటి ఉండబోదన్నాడు.

లోక్‌సభ ఎన్నికలలో తిరస్కరించబడిన కాంగ్రెస్‌వారికిఇంకాఅధికారంలో ఉండేహక్కు లేదన్నారు.

కుటుంబ నియంత్రణను బలవంతంగా అమలుచేసేది లేదన్నారు. కాంగ్రెసుపాలన, అత్యాచారాలతో చేసారని ప్రజల ఆకాంక్షలు నెరవేరేందుకు 5 ప్రతిపక్షాలూ కలిసి జనతా పార్టీగా ఏర్పడ్డాయన్నారు. తమపార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చడం ప్రారంభించిందనీ, దరలు అదుపుచేయడానికి తర్కలు తీసుకుంటున్నామని తెలిపాడు. దరల విషయంలో వ్యాపారవర్గాలు సహకరించకపోతే తగిన తర్కలు తీసుకుంటామని హెచ్చరించారు.

జనతా టికెట్లకోసం కుమ్ములాటలు. అసంతృప్తి గురించి ప్రస్తావిస్తూ ప్రతి నియోజకవర్గానికీ తగిన అభ్యర్థులు చాలమంది వుండొచ్చుగాని టికెట్ యిచ్చేది ఒక్కరికే నన్నారు. తాము జనతాపార్టీ వారమని చెప్పుకుంటూ అధికార అభ్యర్థులపై పోటీచేసేవారిని ప్రజలు ఓడించి కసిదీర్చాలన్నారు.

జనతా అభ్యర్థులపై 'ప్రజాఅభ్యర్థుల' పోటీ

బీహార్ ఎన్నికల రంగంలో గందరగోళ పరిస్థితి

పాట్నా, మే 26

బీహార్ శాసనసభ ఎన్నికల రంగంలో అనేక మంది "తిరుగుబాటు" జనతాపార్టీ అభ్యర్థుల వ్యవహరించడంతో ఎన్నికల వాతావరణం అంతా అయోమయంగా వున్నది.

ముజఫర్ పూర్, దర్భాంగా, పశ్చాంగా, పీతాయార్హి, పూర్ణియా, దా పాత్రి, కిషన్ గంజ్‌లలో, మండి అందిన సమాచారం ప్రకారంఅనేకమంది "ప్రజాఅభ్యర్థులు" జనతాపార్టీ అభ్యర్థులపై పోరాడుతున్నారు ఈ ప్రజా అభ్యర్థుల సంఖ్య అచ్చితంగా తెలియక పోయినప్పటికి రంగంలో వున్న 2329 మంది అభ్యర్థులలో ఈ కోవకు చెందినవారు దాదాపుమంది వున్నారని వార్తలు తెలుపుతున్నాయి.

జనతా పార్టీ ఎన్నికల విజయానికాగా అపై యీ తిరుగుబాటు అభ్యర్థులప్రభావం వుంటుందని అనేక మంది జనతా పార్టీ ప్రముఖులు అంటున్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్ట పరంతమైనదిగాను, విజయవంతమైనదిగాను చేసే అత్యంతో పార్టీ అధికారపక్షం గట్టి పతిపక్షం వచ్చే రూపంలో పార్టీ టిక్కెట్లను పంపిణీ చేసిందని జనతా పార్టీ నాయకులు అరుణ్‌లోలే అన్నారు.

రాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ యస్. యన్. సింగ్ రాజీనామా చేయాలని భారతపంచర్వసమితి నాయకులు శ్రీ రవీంద్రప్రసాద్, శ్రీ అరుణ్‌కుమార్ వర్మలు డిమాండ్ చేశారు.

శాసనసభరద్దు ఉద్యమంలో పాల్గొన్న భారత పంచర్వ సమితి కార్యకర్తలకు, యితరులకు తగినన్ని సీట్లు యివ్వలేదని, పుత్రప్రాతిపదికపై ఎక్కువగా సీట్లను పంపిణీ చేయటం జరిగిందని తరుచు ఒక ఆరోపణ వస్తున్నది.

అయితే అభ్యర్థులలో దాదాపు 60 శాతం మంది కొత్తవారని శ్రీ విన్పిస్తున్నారు. అభ్యర్థులుగా 40 మంది భారతపంచర్వ సమితి వారిని ఎంపిక చేయటం జరిగిందని ఆయన తెలిపారు.

ఇది ఇలా వుండగా యీసారి ఎన్నికలలో కలసి పోటీ చేసేందుకు కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీలు ఒక అవగాహనకు వచ్చాయి. ఈ అవగాహన ప్రకారం కాంగ్రెసుపార్టీ 49 స్థానాలలో కమ్యూనిస్టుపార్టీకి వ్యతిరేకంగా అభ్యర్థులను పోటీ పెట్టదు అయితే 26 నియోజకవర్గాలలో స్నేహ పోటీజరుగుతాయి.

కాంగ్రెసు పార్టీ యూత్ కాంగ్రెసుకు తొమ్మిది సీట్లు మాత్రమే యివ్వటంవల్ల విరసలు వ్యక్తం అయ్యాయి.

పదేళ్ళలో నిరుద్యోగాన్ని నిర్మూలిస్తామని శ్రీ మొరార్జీ

న్యూ ఢిల్లీ, మే 26

వచ్చే పదేళ్ళలో నిరుద్యోగంనిర్మూలించడానికి కృత నిశ్చయంతో ఉన్నామని, మన ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మలంటి వ్యవసాయోత్పత్తి పెంపుకై సాధ్యమైనన్ని అవకాశాలుకల్పిస్తామని ప్రధాని శ్రీమొరార్జీ దేశాయ్ నేడిక్కడ అన్నారు.

ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ప్రారంభ సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగించారు.

"నగరాల్లో ఉండే జనం గ్రామాలకోసం పడుగులెత్తే విధంగా గ్రామీణ పరిస్థితులు మెరుగుచేస్తాం"అని నన్నుఆదుకోవ చెప్పారు. అయితే కేంద్రంలోని ప్రభుత్వం తీరులోనే నడిచే రాష్ట్ర ప్రభుత్వాలున్నపుడే ఇది సాధ్యమవుతుందన్నారు.

అసెంబ్లీ అరడు కొత్తగా ఎన్నికల నిర్వహణఅనివార్యిస్తూ ఇంతకంటే రాజ్యాంగ బద్ధమైన తర్క మరొకటి ఉండబోదన్నాడు.

లోక్‌సభ ఎన్నికలలో తిరస్కరించబడిన కాంగ్రెస్‌వారికిఇంకాఅధికారంలో ఉండేహక్కు లేదన్నారు.

కుటుంబ నియంత్రణను బలవంతంగా అమలుచేసేది లేదన్నారు. కాంగ్రెసుపాలన, అత్యాచారాలతో చేసారని ప్రజల ఆకాంక్షలు నెరవేరేందుకు 5 ప్రతిపక్షాలూ కలిసి జనతా పార్టీగా ఏర్పడ్డాయన్నారు. తమపార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చడం ప్రారంభించిందనీ, దరలు అదుపుచేయడానికి తర్కలు తీసుకుంటున్నామని తెలిపాడు. దరల విషయంలో వ్యాపారవర్గాలు సహకరించకపోతే తగిన తర్కలు తీసుకుంటామని హెచ్చరించారు.

శ్రీమతి శతపథిపై రాబీరే విమర్శ

భువనేశ్వర్, మే 26

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి నందినీశతపథి వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు విధాయక ఆదార్య మంత్రివర్గం చేసిన నిర్ణయాన్ని అసులుజరపాలని జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాబీరే నేడు గవర్నర్ శ్రీ హరిచరణ్‌సింగ్‌బ్రార్‌కు విజ్ఞప్తి చేశారు.

ఆరోపణలపై ప్రాథమిక విచారణకు గత ప్రభుత్వం నిర్ణయించిన అనంతరం దానిని తదనంతరపు ప్రభుత్వం త్రోసిపుచ్చలేదని అయన పత్రికల వారితో అన్నారు.

అధికారంలో వున్న వారికి వ్యతిరేకంగా ఆరోపణలు వచ్చే అవి న్యాయపరిశీలనకు అర్హమైనవనీ, ఆ దార్య ప్రభుత్వం తీసుకున్ననిర్ణయంఅమలుపై గవర్నర్ త్వరలో నిర్ణయం తీసుకోగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అత్యవసర పరిస్థితి కాలంలో జరిగిన అరెస్టులమ శ్రీమతి శతపథి పమర్థించినట్లు వెలువడిన వార్తలవల్ల ఆయన "దిగ్భ్రాంతిని, విచారాన్ని" వ్యక్తం చేశారు. తన ముఖ్యమంత్రి పదవి హయాంలో డిటెన్యూలవల్ల మంచిగా ప్రవర్తించినట్లు శ్రీమతి శతపథి చేసిన ప్రకటన,జనతాపార్టీ వాదాలకు, విధానాలకు అనుగుణమైనదికాదని "అమె జనతా పార్టీకి పూర్తిగా విడాకులు యిచ్చింది" అని శ్రీ రాబీరే అన్నారు.

నూతన పార్టీ ప్రధాన కార్యదర్శిగా యిటువంటి ప్రకటనలవల్ల ప్రేక్షకుడిగా వుండలేనని, ఈవిషయం జాతీయ కార్యవర్గంలో చర్చకు తీసుకుంటామని ఆయన అన్నారు.

శ్రీమతి శతపథికి అత్యవసరీలనాసీ, అత్యవసర పరిస్థితికాలంలో చేసిన తప్పులను ఒప్పుకునే మేరో వంచ త్తిగాని లేదని, అందువల్ల అమె గెలవు కొరకు డెంకనాల్ నియోజకవర్గానికి వెళ్ళలేనని శ్రీ రాబీ రేఅన్నారు,

తీహార్ జైల్నాయక్ అదే సమావేశంలో మాట్లాడుతూ ఒకవేళ అవాంతరీయ శక్తులు జనతాపార్టీ టిక్కెట్టు పొందినా వారిని త్రోసిపుచ్చే హక్కు ఓటర్లకు వున్నదన్నారు

జూన్ 14 సాయంత్రం నుండి ఎన్నికల ఫలితాల ప్రకటన

ఎన్నికల ప్రధాన కమిషనర్ శ్రీ స్వామినాథన్ వెల్లడి

పాట్నా, మే 26

14 జూన్ సాయంత్రంనుండి శాసన సభల ఎన్నికల పరిణామాల ప్రకటించడం ప్రారంభమౌతుందని ఎన్నికల ప్రధాన కమిషనర్ శ్రీ టి. స్వామినాథన్ నేడు యిక్కడ పత్రికలవారికి చెప్పారు.

బ్యాలెట్ పత్రం కౌంటర్ పాయింట్‌పై ఓటరు సంతకంగానీ, వేలిముద్రగానీ తీసుకునే పద్ధతిని పునరుద్ధరిస్తారా అని ప్రశ్నించగా ఈ పద్ధతిని తన "వకాలా"కు వ్యతిరేకంగా 1974 లో అలిఖనక్ష పార్టీ సమావేశంలో రద్దు చేయబడిందని అన్నారు.

వచ్చే ఎన్నికల అనంతరం అటువంటి డిమాండ్ వస్తే పరిశీలిస్తామని అయన అన్నారు.

ఉత్తరబీహార్‌లోని వరదబాధిత ప్రాంతాలలో ఓటర్లను తరలించడానికి ఏ మైనా ఏర్పాట్లు చేస్తారా అని ప్రశ్నించగా దానికి నిలుపడి నిర్ణయాలకు తర్కలు తీసుకుంటున్నామని శ్రీ స్వామినాథన్ అన్నారు.

పాత అలవాటు

విస్సూ, మే 26

విస్సూ సీటు నుండి పోటీ చేస్తున్న జనతాపార్టీ అభ్యర్థి నేడు వేడుగా కాంగ్రెసుపార్టీ ఆఫీసుకు వెళ్ళి అక్కడ ప్రచారం ప్రారంభించారు.

తనకు తొడ్పాటు యివ్వాల్సిందిగా ఆఫీసులోకి వెళ్ళి కోరగా ఆఫీసులోవున్న కాంగ్రెసు వారంతా తప్పకుండా తొడ్పడుతామని నవ్వుల మధ్య హామీ యిచ్చారు. ఈ అభ్యర్థి పేరు శ్రీ దౌంత్ రామమోహన్. ఈయన ప్రతిపక్ష శ్రీమతి ఉషా మల్హోత్రా (కాం).

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 26

విజయవాడలో నేడు రికార్డు అయిన అత్యధిక పగటి ఉష్ణోగ్రత 112 ఫారన్‌హీట్ డిగ్రీలు.

పత్రికా ఉద్యోగులకు తాత్కాలిక భృతి

కేంద్ర కార్మిక మంత్రి వివరణ

మద్రాసు, మే 26

పత్రికా ఉద్యోగులకు తాత్కాలిక భృతి చెల్లింపుకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు జరిగేలా ప్రభుత్వం తగిన తర్కలు తీసుకుంటుందని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రవీంద్రవర్మ నేడిక్కడ చెప్పారు.

ఈ సమస్యపై రెండు వళల వారికి కోర్టుకు వెళ్ళే అర్హత వున్నదని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ చేసినట్లు చెప్పబడుతున్న ప్రకటనపై ఎవరూ ఆపోహలకు గురి కావలసిన అవసరం లేదని అయన అన్నారు.

తాత్కాలిక భృతి చెల్లింపుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసిన అనంతరం ప్రభుత్వం తన చేతులు కడిగి వేసుకున్నదని భావించరాదన్నారు.

ఆసుపత్రి వదలని రోగి

న్యూఢిల్లీ, మే 26

ఢిల్లీ ఇర్విన్ హాస్పిటల్ నుండి ఒక రోగిని ఎంపిచేయడానికి పోలీసుల పాయం కోరాల్సి వచ్చింది

15 రోజుల క్రితం సఫ్దార్‌జంగ్ అనే వ్యక్తి వచ్చారు. అయన కడుపు మీద శస్త్రచికిత్సలు జరిగాయి వైద్యం ముగిసింది డాక్టర్లు అతన్ని డిశ్చార్జ్ చేశారు. కానీ అస్పత్రిలోనే ఉంటానని దాని పట్టు పట్టారు.

అతనిని డిశ్చార్జ్ చేయవద్దని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ పర్సనల్ అసిస్టెంట్ [పి. ఎ] శ్రీ అశ్వనీ కుమార్ మెడికల్ సూపరింటెండెంట్‌కు లేఖ రాశారు పరిణామంగా దాసను పంపేయడానికి డాక్టర్లు గత కొద్ది రోజులుగా ఒత్తిడి తెచ్చినప్పటికి విఫలమయ్యారు.

మళ్ళీ ఉత్తర్వు లిచ్చేవరకూ దాసను విడుదల చేయనాదని అశ్వనీ కుమార్ లేఖ పేర్కొంది పాత ఢిల్లీనుండి జనతా పార్టీ నాయకులతో ఒకరు సీనియర్ డాక్టరీలకు ఫోన్ చేశారు. దాస్ కొరకంత కాలమూ అస్పత్రిలో ఉండాలని చెప్పారు.

మరో వ్యక్తి అయితే డాక్టర్లు ఒప్పుకునే వారే కానీ దాస్ లాంటి వ్యక్తి వచ్చి ఉంటానికేలా కారణం ఉందని డాక్టర్లు అనుమానించారు. తాము పదే పదే డిశ్చార్జ్‌చేసిన కొగిని వెంనే అనవరమయిన వారికి ఆ సందేశం ఇవ్వకపోతే సమ్మె చేస్తామన్నారు

సమ్మె జరిగేలోపుగా ఒక సీనియర్ డాక్టర్‌వచ్చి పేషెంటును తన వార్డులకి మార్చించుకున్నాడు. అస్పత్రిపై ఒత్తిడి జేస్తున్న రాజకీయపక్షాలను సంప్రదిస్తానని చేయడుకు ఇలా చేయకతప్పదని పట్టుపట్టే డాక్టరీలకు అయన చెప్పారు. సమ్మె విరిచింది.

మరో సీనియర్ డాక్టర్ ప్రొఫెసర్ నాయర్‌వచ్చి దాసకు గత శనివారం మళ్ళీ డిశ్చార్జ్ పత్రి అందించడంతో పెద్ద రభసజరిగింది. దాస్ అతనిచుట్టుపుంతా వచ్చి తమకు పైస్థాయిల్లో సంబంధాలున్నాయని డాక్టర్లందరినీ ఉద్యోగాలనుండి తొలగించేట్లు చేస్తామని బెదిరించారట!

చివరికి డిప్యూటీమెడికల్ సూపరింటెండెంట్ శ్రీ చక్రవర్తి కూడా వచ్చిదాసను వెళ్ళి పోవలసిందని చెప్పారు. అయినా ఫలితం లేకపోవడంతో సెంట్రల్ రిస్పిక్టబుల్ పోలీసుకు పిర్యాదు చేశారు

తుర్కిమన్ గేటు వద్ద దాసను ఎవరో కత్తితో పొడిచారు. దాడిదారు అరెస్టయ్యాడు. ఇప్పుడు దాస్ ప్రాణానికి ఎలాంటి ప్రమాదంలేదని వైద్యులు ప్రకటిస్తే అరెస్టయిన వ్యక్తికి బెయిల్ దొరికే అవకాశం ఉంది.

అతనికి బెయిల్ రాకూడదని దాస్, అతని బంధువులు పట్టుపడుతున్నారు. అందుకనే దాసను అస్పత్రిలో ఉంచాలనుకున్నారు.

కానీ దాడిదారును డాక్టర్లు జనవరుస్తున్నారంటూ దాస్ అతని బంధువులు చేసిన ఆరోపణలు వీలమైనవనీ, పచ్చిఅబద్ధాలనీ డాక్టర్లు విరిపించారు.

జనరల్ పావ్లోవ్‌స్కీ అగ్రా పయనం

పూనే మే 26

సోవియట్ సైనికదళాధిపతి జనరల్ ఇ. జి. పావ్లోవ్‌స్కీ నిన్న ఇక్కడి సైనిక అధికార శిక్షణకళాశాలను, మిలటరీ ఇంజనీరింగ్ కళాశాలను, సందర్శించి అగ్రా నియలుదేరి వెళ్ళారు.

ప్రధానితో శ్రీ హక్సర్ భేటి

న్యూఢిల్లీ, మే 26

పదవీ విరమణ చేస్తున్న ప్రణాళికా సంఘ డిప్యూటీ చైర్మన్ శ్రీ పి.యన్. హక్సర్‌ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్‌ని నిన్న కలుసుకున్నారు.

శ్రీమతి మమ్మా పటేల్, శ్రీ ఎన్. ఎం పెరీడ్ (మాజీ ఎం. పి), ఇటీవల జనతాపార్టీలో చేరిన శ్రీ దివిషసింగ్ కూడా మొరార్జీదేశాయ్‌ని కలుసుకున్నారు.

శ్రీకాకుళం, మే 26

శ్రీకాకుళం 3 వ వార్డు బుధ్వేపేటకు చెందిన తంగి అదినారాయణ భార్య అమ్మన్న, వైశ్యరాజు అప్పలరాజు కాపు ఢీకొని మృతి చెందింది.

శిశుజననాల యోచన లేకుండానే శయనిస్తున్న 30 కోట్ల జంటలు

న్యూఢిల్లీ, మే 26

తమకు బిడ్డలు ఎన్నారు పుట్టాలో వద్దో ముందుగా నిర్ణయించుకోకుండానే వివాహంతర్వాత దంపతుల్లోనగరం జంటలు రాత్రి కలిసి శయనిస్తున్నాయి.

ఇలా పుట్టే పిల్లల సంఖ్య తగ్గించడానికి అనేక వ్రణాళికాలు రకరకాల తర్కలు చేపడుతున్నారు.

ప్రపంచంలో 1971 లో కుటుంబ నియంత్రణపై వెచ్చించిన ధనం వ్రస్తుతం రెట్టింపయింది.

వ్రపంచ మంతటా పేదలు, అవివాహితులు, గ్రామీణులు తదితరు30కోట్ల మంది దంపతులకు మాత్రంపిల్లలకనాలపద్దా కంటే ఎప్పుడు? అనే ఆలోచన రావడమే అరుదు చాలా మంది పాత కాలం పాటు పద్ధతుల్లో గర్భనిరోధానికి పాల్పడి ప్రాణం మీదికి తెచ్చుకుంటున్నారు.

ఆఫ్రికా, పశ్చిమాసియా, బాలి, పాక్, బంగ్లాదేశ్‌లలో ప్రతి పదిజంటలకూ ఒక జంట మాత్రమే కాంట్రాసెప్టివ్‌లను వాడుతోంది.

13 కోట్ల మందికి బిడ్డలు

1975 లో ప్రపంచ వ్యాపితంగా 13 కోట్ల మంది యువత వయస్కులు బిడ్డల్ని కన్నారు. వీరిలో అమెరికాకు చెందిన ఆరు లక్షల మంది బాల మాతలున్నారు. అకాల గర్భధారణ జననవరపు గర్భాల సంఖ్య పెరుగుతోంది.ఏటా ప్రపంచంలో 3 కోట్ల 50 లక్షల గర్భ స్రావాలు జరుగుతున్నాయి.

వీటన్నింటినీవట్టి పంతాన నిరోధం అత్యవసరమని వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ ఎరోధన సంస్థకు డ్రూపిస్టోఫ్కి చెప్పారు.

కుటుంబనియంత్రణలో అన్నిటికంటె మంచి పద్ధతిగా స్టెరిలైజేషన్ ముందుకొచ్చింది. 1970 దశకంలో ఇది దాని ప్రాచుర్యం పొందింది. వ్రస్తుతం ప్రపంచమంతటా 7 కోట్ల 50 లక్షల మంది స్టెరిలైజేషన్‌ద్వారా సంతానాన్ని నిరోధిస్తున్నారు. భారతదేశ రాజకీయాల్లో ఈ స్టెరిలైజేషన్ పెద్ద దెబ్బ కొట్టింది. అయినా వీటి సంఖ్య పెరిగే మాదనలే కనిపిస్తున్నాయి.

చైనాలో దశమకు పైగా జంటలు రోజూ సహవాసమై ప్రతి ఏటా తమ బృందంలో ఎంతమంది పుట్టాలన్న కసయం ముందే నిర్ణయించుకుంటారు. ఇందోనేసియాలో కాంట్రా సెప్టివ్‌లను "పల్లుల పథకం" ప్రచారంలోకితెచ్చింది

అమెరికాలో యువత వయస్కులకు పెళ్ళి సమస్యలు చెప్పే పాఠాలు ప్రాథమిక కార్య క్రమం ఉంది పరిణామం పై దేశాలలో జననాల సంఖ్య తగ్గింది.

కార్మికమంత్రి కప్పదాట్లు

డాక్టర్ గౌడ్ విమర్శ

హైదరాబాద్, మే 26

త్రైపాక్షిక స్వభావంగల అమలు జరుపుతా కమిటీ తర్చించాల్సివున్న ఎ

విశాలాంధ్ర

1977 మే 27 శుక్రవారం

షేక్ అబ్దుల్లా అపసవ్య ధోరణి

జమ్మూ - కాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా చేస్తున్న కొన్ని ప్రసంగాల ధోరణి ప్రమాదకరంగా వుంటున్నది. కేంద్రంలో యిదివరకు అధికారంలో వున్న కాంగ్రెసూ, ప్రస్తుతం పాలిస్తున్న జనతా పార్టీ రెండూ భారత యూనియన్‌లో కాశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి వుంటోన్న ప్రత్యేక ప్రతిపత్తిని రద్దుచేయాలని యత్నిస్తున్నట్లు ఆరోపిస్తూ చేసిన తాజా ప్రసంగం సరిగా యిటువంటిదే. ఎన్నికలలో ప్రత్యర్థులపై ఆరోపణలు, ప్రత్యారోపణలు సహజమే అయినా జాతీయ సమైక్యత, ప్రాదేశిక సమగ్రత వంటి విస్తృత ప్రయోజనాల దృష్ట్యా కొంత సంయమనం, నిగ్రహం పాటించవలసిన బాధ్యత అన్ని పక్షాల పైనా సమంగానే వుంటుందనడంలో సందేహం లేదు. అందునా కాశ్మీర్ వంటి సమస్య పూర్వాపరాల దృష్ట్యా యిది మరింత అవసరం అనడం నిర్వివాదాంశం.

కాశ్మీర్ రాజకీయాలలో కొన్నేండ్ల పాటు సాధారణ పరిస్థితుల అనంతరం తిరిగి కొన్ని ఆందోళనకర పరిణామాలు తలెత్తడానికి కాంగ్రెసూ, జనతా పార్టీ, షేక్ అబ్దుల్లా ముగ్గురూ కారణమేనన్న వాస్తవాన్ని గుర్తించడం అవసరం. కాంగ్రెసు పార్టీ కేంద్ర నాయకత్వంతో కుదిరిన అవగాహన ఫలితంగా రెండేండ్ల క్రితం కాంగ్రెసు - నేషనల్ కాన్ఫరెన్స్ మిశ్రమ ప్రభుత్వాధినేతగా అధికారంలోకి వచ్చిన షేక్ అబ్దుల్లాకు గత లోక్‌సభ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ తన తోడ్పాటును ఉపసంహరించుకొంది. దానితో షేక్ అబ్దుల్లా మంత్రివర్గం నుండి కాంగ్రెసు సభ్యులు వైదొలగారు. కాంగ్రెస్ పార్టీపై కక్షతో శాసనసభను రద్దుచేసి ఎన్నికలు జరిపించాలని గవర్నర్‌కు అబ్దుల్లా సిఫారసు చేశారు. శాసనసభలో కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు తగిన దానికన్నా ఎక్కువగానే సంఖ్యాబలం వున్నప్పటికీ కాంగ్రెసును యిరుకున పెట్టే ఉద్దేశ్యంతో కేంద్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం సైతం షేక్ అబ్దుల్లా వైఖరిని సమర్థించి కాంగ్రెసు పార్టీకి ఆ అవకాశాన్ని నిరాకరించింది.

అబ్దుల్లా చివరికి తన నేషనల్ కాన్ఫరెన్స్‌ను రద్దు చేసుకొని జనతాపార్టీలో విలీనం కాగలడనే పాక్షిక రాజకీయ ప్రయోజనమే కేంద్రం అప్పటి ఈ వైఖరికి కారణమనుకోవడంలో అసహజమేమీ లేదు. అయితే కాశ్మీర్‌లోని వివిధ పరిస్థితుల కారణంగా యిది సాధ్యం కాలేదు. జనతా మద్దతును దానితో సర్దుబాట్లను అబ్దుల్లా అభ్యర్థించడం, అందుకు ప్రతిగా ఆయన్నే సపరివారంగా జనతాపార్టీలో చేరవలసిందిగా వీరు ఆహ్వానించడం వగైరా పరిణామాలన్నీ బహిరంగ రహస్యాలే. ఏదేమైనా ఉభయుల లక్ష్యం నెరవేరని పరిస్థితుల్లో అబ్దుల్లాకు అటు కాంగ్రెస్‌తోనూ, యిటు జనతాపార్టీతోనూ ఘర్షణ అనివార్యమైంది. ఈ సందర్భంగా ఉభయులనూ దెబ్బతీసేందుకు "కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి"కి ప్రమాదంఅన్న భూతాన్ని రెచ్చగొట్టి ఆ రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టించాలని జూస్తున్నాడు.

ఈనాటి జనతాపార్టీ భాగస్వాముల్లో ఒకటైన జనసంఘ్ గతంలో భారత రాజ్యాంగంలో కాశ్మీర్‌కు సంబంధించి ప్రత్యేక ఏర్పాటు అయిన ఆర్టికల్ 370ని రద్దు చేయాలన్న వైఖరిని తీసుకొన్నందున ఈ విషయంలో కాశ్మీర్ ప్రజల్లో వున్న అనుమానాలను ఆధారం చేసుకొని అబ్దుల్లా ఈప్రచారానికి పాల్పడుతున్నట్లు స్పష్టమే. మాజీ జనసంఘ్ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్, అలాగే జనతాపార్టీ ప్రస్తుత అధ్యక్షులు చంద్రశేఖర్ ఏకపక్షంగా ఆ ఏర్పాటును రద్దు చేయాలన్నది తను యిప్పటి వైఖరి కాదని వివరించినా అబ్దుల్లా అపసవ్య ధోరణికేమీ అడ్డు రాలేదు. రాజ్యాంగంలోని తాత్కాలిక, పరివర్తనా స్వభావంకల అంశాలలో ఒకటి కాశ్మీర్ ప్రతిపత్తికి సంబంధించిన ఈ ఆర్టికల్. అందువల్ల కాశ్మీర్ ప్రజల నమ్మకంతో ఏనాటికైనా దీనికి సంబంధించి శాశ్వత ఏర్పాటు జరగవలసి వుంది. కాగా ఎన్నికల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని భారత యూనియన్‌లో కాశ్మీర్ విలీనం అన్న చారిత్రక వాస్తవాన్ని తిరిగి ఒక వివాదాంశంగా అబ్దుల్లా చేయ ప్రయత్నించడం నిప్పుతో చెలగాటమాడే ప్రమాదకర వైఖరి అని గుర్తించి బాధ్యతాయుతంగా వ్యవహరించడం అందరికీ శ్రేయస్కరం.

హిందూమహాసముద్రంలో నాలుగు అమెరికా యుద్ధనౌకలు

వాషింగ్టన్ మే 25

అమెరికా నౌకా దళానికి చెందిన నాలుగు యుద్ధనౌకలు హిందూ మహా సముద్రంలో ప్రవేశించాయి. పూర్తిగా నిస్సైనికరణ చెందుతూ వుండాలని అమెరికా అధ్యక్షుడు కార్టర్ చెప్పిన ప్రాంతమే ఈ హిందూ మహాసముద్ర మండలం

గైడెడ్ మిసైలింగ్ గల క్రూయిజర్ స్ట్రైకర్, డిస్ట్రాయర్ మోర్టన్, ఫ్రిగేట్ బ్రేథ్ ఆయిలర్, మిస్సిలియర్‌లు ఈ దళములో వున్నాయనీ, ఈ విషయ పైట్ హౌస్‌కు తెలుసునని అమెరికా రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి.

ఈ దళం ఎటువంటి ప్రకటనలేకుండానే సదకొండు రోజుల క్రితం హిందూమహాసముద్రంలో ప్రవేశించింది.

సోవియట్-ఫిన్లాండ్ సంయుక్త ప్రకటన

మాస్కో, మే 25

సోవియట్ అధ్యక్షులు బొర్గోర్నీ, ఫిన్లాండ్ అధ్యక్షులు నికొనెన్‌లు సోదరులు చేసిన సంయుక్త ప్రకటనను సోవియట్ వార్తా సంస్థ నేడు మిందటివేళలో ప్రముఖంగా ప్రకటించింది.

నేపాల్ వ్యతిరేక ప్రచారానికి జనతా ప్రభుత్వం కారణంకాదు

తులసిగిరి ఆరోపణలకు శ్రీ చంద్రశేఖర్ ఖండన

న్యూఢిల్లీ, మే 24

భారత్‌లో జనతాపార్టీ ప్రభుత్వం ఏర్పడటంతో "అక్కడ నేపాల్ విద్వేష వాతావరణం" సాగుతున్నదని నేపాల్ ప్రధానమంత్రి తులసిగిరి చేసిన ఆరోపణలను జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ నేడు ఖండించారు.

నేపాల్‌మాజీ ప్రధాని బి.పి కోయిరాలను, పొరుగుకు లుమానవహక్కులఆరోపం అయిన జరుపుతున్న పోరాటాన్ని బలపరచేవారు భారత్‌లోఎక్కువగా వున్నారు. ఇటువంటి అభిప్రాయాలను వ్యక్తం చేయటాన్ని జనతాపార్టీగాని, పార్టీ ప్రభుత్వంగాని విచారించలేదని ఆయన చెప్పారు.

తాను నేపాల్ రాజును కలుసుకోవటాన్ని తులసిగిరి ప్రస్తావించటంపట్ల శ్రీ చంద్రశేఖర్ విచారం వెలిబుచ్చారు.

తన భాట్మండ్ పర్యటనగాని, నేపాల్ రాజును తాను కలుసుకోవటంగాని అంతా ప్రైవేట్ స్థాయిలోనే జరిగింది. ఈ సమావేశం గురించిగాని, సమావేశంలో జరిగిన సంభాషణలను గురించిగాని నేను ఎవరికీ తెలుపలేదు అని ఆయన చెప్పాడు.

ప్రధాని పదవిలో వున్న బాధ్యతాయుతమైన వ్యక్తి బాధ్యతారహితమైన ప్రకటనలు చేయటం దురదృష్టకరమని ఆయనన్నాడు.

భారత ప్రధాని లేక విదేశాంగమంత్రి దూతగా నేను నేపాల్‌ను సందర్శించలేదు వ్యక్తిగత హోదాలోనే నేను ఈ పర్యటన జరిపాను అని ఆయనన్నాడు.

భారత్‌లో ఆకాశవాణి, టెలివిజన్‌లను గురించి తులసిగిరి చేసిన ప్రస్తావనలను ప్రస్తావిస్తూ భావ ప్రకటనా స్వేచ్ఛకోరకు గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా జనతాపార్టీ తీవ్ర పోరాటాన్ని సాగించింది. మాజీ ప్రధాని కొయిరాలకు అనుకూలంగా వెలిబుచ్చిన కొన్ని అభిప్రాయాలను ఆకాశవాణి, టెలివిజన్‌లు ప్రసారం చేస్తే అలా ప్రసారం చేయటాన్ని ప్రభుత్వం లేక జనతాపార్టీ ఏ విధంగా నివారించగలదని శ్రీ చంద్రశేఖర్ ప్రశ్నించాడు.

షేక్ అబ్దుల్లా ప్రకటన పట్ల విచారం

కాశ్మీర్‌కు ప్రత్యేక స్థానాన్ని చెప్పే రాజ్యాంగంలోని 370 వ ఆర్టికల్‌ను రద్దు చేయాలని జనతాపార్టీ ఎదురుచూస్తుందని అభిప్రాయ పడుతున్నదని శ్రీ షేక్ అబ్దుల్లా చేసిన ప్రకటనపట్ల శ్రీ చంద్రశేఖర్ విచారం వెలిబుచ్చారు.

పార్టీలోగాని, ప్రభుత్వంలోగాని ఇటువంటి ఆలోచన ఏదీ లేదని ఆయనన్నారు. ఈ విషయాన్ని పదేపదే స్పష్టీకరించటం కూడా జరిగిందని ఆయనన్నారు.

ఎటువంటి ప్రాతిపదికలేని ఆరోపణను షేక్ అబ్దుల్లావంటిముఖ్యనాయకుడుచేయటం దురదృష్టకరం. ఎన్నికల ప్రయోజనంకోసం ఇటువంటి ప్రకటనలుచేస్తే అది వేరే విషయం అని ఆయనన్నాడు.

బెదరింపులతో నిధులు వసూలు చేయటంలేదు

శాసనసభ ఎన్నికలకై పారిశ్రామికవేత్తలు, వాణిజ్య వేత్తల నుండి బెదరింపులతో జనతాపార్టీ నిధులను వసూలుచేస్తున్నదన్న ఆరోపణలను శ్రీ చంద్రశేఖర్ ఖండించాడు.

నిధుల వసూళ్ళ కార్యక్రమం కేంద్ర మంత్రులకు లేక రాష్ట్ర మంత్రులకు అప్పగించలేదు ఒకవేళ ఎవరైనా అలా వసూళ్ళు చేస్తుంటే పార్టీ ఆమోదం లేకుండా వారు అవి చేసినట్లేనని ఆయనన్నాడు.

అనితీతి నిర్మూలన దర్యాప్తు కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీ కె. సంతానం ఈవిషయంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, శ్రీసంతానం ఒక ముఖ్యమైన వ్యక్తి అని. ఆయనచేసిన ఆరోపణలను పార్టీ పరిశీలించగలదని చెప్పాడు.

ఈ ఆరోపణలకు సంబంధించిన సమాచారాన్ని శ్రీ సంతానంముందే పేకటించవలసిందిగా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీహెగ్డేను ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ కోరాడు. శ్రీ హెగ్డే, జనతాపార్టీ కన్నాటకశాఖలు శ్రీ సంతానంముందే ఈ సమాచారాన్ని పేకటించనున్నట్లు ఆయన తెలిపాడు.

బెదిరింపులకు లొంగి జనతాపార్టీ ఎన్నికల నిధికి విరాళాలు వివ్వవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.

రాజ్ నారాయణ్ వ్యాఖ్యలపై ప్రశ్నలు

శ్రీ చంద్రశేఖర్ నేడు జరిపిన పత్రికాగోష్ఠిలో కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ రాజ్ నారాయణ్ ఇటీవల లక్నో, బొంబాయిలలో చేసిన వ్యాఖ్యలను గురించి విలేకరులు అనేక ప్రశ్నలు అడిగారు.

ఈ ప్రశ్నలకు సర్దుగా మాటంగాను. హాస్య ధోరణిలోనూ శ్రీ చంద్రశేఖర్ సమాధానమిచ్చారు.

ఆరోగ్య కారణాల దృష్ట్యా జనతాపార్టీ నాయకులు శ్రీ చరణ్‌సింగ్, శ్రీ జగజీవన్‌రామ్‌లు శాసనసభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకపోవచ్చునని శ్రీరాజ్ నారాయణ చేసిన వ్యాఖ్యలు సమాధానమిచ్చేటప్పుడు జనతా పార్టీకి చెందిన ఈ ఇద్దరు నాయకుల ఆరోగ్య పరిస్థితిపై వివేచిక శ్రీ రాజ్‌నారాయణ మంత్రి హోదాలో యిచ్చారో లేక వ్యక్తిగతమైన హోదాలో యిచ్చారో నాకు తెలియదు. వీరిద్దరు నాయకుల ఆరోగ్యం గురించి నాకు ఎటువంటి వార్త అందలేదు అని ఆయన చెప్పాడు.

పార్టీ టిక్కెట్లకై రద్దీ

శాసన సభ ఎన్నికలలో పార్టీ టిక్కెట్లకై రద్దీ విపరీతం. పార్టీ అభ్యర్థుల ఎంపికపై అసమ్మతి ప్రకటనలు విడుదలవటం పరస్పర పార్టీ పక్షాలకుమధ్యనే ప్రమాదం వుంటకోదని శ్రీ చంద్రశేఖర్ తెలిపాడు.

నూతనంగా ఏర్పడిన పార్టీలో పాలంభ సమస్యలను పెద్దగా పట్టించుకోకుండా లోక్‌సభ ఎన్నికలలో వలే జనతా పార్టీని బలవరచ వలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.

పార్టీ అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా ఇంకా పోటీలో వున్న పార్టీ కార్యకర్తలను పోటీ నుండి రిటైర్ కావలసిందిగా ఆయన కోరాడు.

పార్టీ పక్షులు క్రమశిక్షణకు లోబడి వుండాలి. అధికార అభ్యర్థులను వ్యతిరేకిస్తున్న వారిని పార్టీ నుండి బహిష్కరించటం జరుగుతుంది. క్రమశిక్షణా రాహిత్యాన్ని ఏ పార్టీ సహించబోదు అని ఆయన హెచ్చరించాడు

నూతనంగా ఏర్పడిన జనతాపార్టీ అణచివేసే పాలననుండి ప్రజలను యింకా విముక్తులను చేయలేదని అన్నాడు.

ఈ క్రమం యింకా కొనసాగుతున్నదని అన్నాడు. మిగిలి పోయిన కర్తవ్యాన్ని పూర్తి చేసేందుకు లోక్‌సభ ఎన్నికలలో వలే జనతాపార్టీని బలవరచవలసిందిగా ప్రజలను కోరాడు.

మరోపారి తీర్పు నివ్వవలసిందిగా కోరటం కాంగ్రెస్‌పార్టీ భాషను మాట్లాడటం కాదాఅనిఒకడు ప్రశ్నించగా, పోలికనమస్యే లేదు. వాస్తవాలను వెలికితీయటంతో గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్‌పార్టీ నూతన తీర్పులను కోరుతూనే వస్తున్నదని ఆయన అన్నాడు.

పార్టీ అభ్యర్థిత్వం కోసం అర్హులైన వారు అనేక మంది దరఖాస్తులు పెట్టినందున పార్టీ అభ్యర్థుల జాబితాలో అందరిని ఇమిడ్చం సాధ్యపడలేదు వున్న పీట్లకంటే అర్హులైన అభ్యర్థులు అధికంగా వున్నారు అందుచేతనే అధికార అభ్యర్థులకు అనుకూలంగా పోటీ నుండి రిటైర్ కావలసిందిగా నేను పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నాను అని ఆయనన్నాడు.

తగినంత వ్యవధి వుంటే మరింత సంతృప్తికరమైన విధంగా అభ్యర్థుల జాబితాను రూపొందించివుండేవారమని ఆయన అన్నాడు.

భవిష్యత్తులో ఇటువంటి సమస్యల నివారణకు పార్టీ అభ్యర్థులను ఎన్నికచేసేందుకు ఒక యంత్రాంగాన్ని రూపొందించటం జరుగుతుందని చెప్పారు.

జనతా తిరుగుబాటు అభ్యర్థులు ఎక్కువమంది పోటీలోవున్నా ఎన్నికల పరిణామాలో గుణాత్మకమార్పులు వుండబోవని చెప్పాడు.

అభ్యర్థుల జాబితాలో మైనారిటీలకు, మహిళలకు ప్రాతినిధ్యంకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, పార్టీ ఒక విధానాన్ని రూపొందించింది కాన్ని సందర్భాలలో ఆ విధానానికి కట్టుబడివుండటం సాధ్యపడలేదు. అయితే మార్గదర్శక సూత్రాలు ఉల్లంఘించబడినవని చెప్పటం సరికాదు అని ఆయనన్నాడు.

ఉత్తరప్రదేశ్‌లో పార్టీ పరిశీలకులైన శ్రీ తుజేసింగ్ సమర్పించిన జాబితాలో 88మంది పేర్లనుతాను మార్పుచేసినట్లు శ్రీ రాజ్‌నారాయణ్ చేసిన వ్యాఖ్యలను గురించి ప్రస్తావించగా జాబితాను నేనుపరిశీలించానని చెప్పటంపాటు పార్టీ అధ్యక్షులుకూర్చబడ్డారు అని శ్రీ రాజ్‌నారాయణ్. ఇరువురు భావించరాదు. నేను జాబితాకు తుదిరూపమివ్వవలసి వుంది. విధ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నతరువాతనే నేను కొన్ని మార్పులు చేశానని ఆయన చెప్పాడు.

పరిశీలకునిగా తాను రూపొందించిన జాబితాను మార్చారని శ్రీ తుజేసింగ్ బహిరంగపూర్వకంగా కోరారా అని ప్రశ్నించగా ఆయననే అడగండి అని శ్రీ చంద్రశేఖర్ అన్నాడు. శ్రీ తుజేసింగ్‌కు ఏవైన హామీలు ఇచ్చివుంటే ఆ హామీలలోని ప్రతి మాటకు కట్టుబడి వున్నామని చెప్పాడు.

370 ఆర్టికల్‌ను రద్దుచేసే ప్రతిపాదన కేంద్రానికిలేదు

అధికార ప్రతినిధి వెల్లడి

న్యూఢిల్లీ, మే 24

భారత్ యూనియన్‌లోనే జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేకస్థానాన్ని కల్పించే రాజ్యాంగంలోని 370 వ ఆర్టికల్‌ను రద్దుచేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

రాష్ట్రానికిగల ప్రత్యేకస్థానాన్ని జనతా పార్టీ ప్రభుత్వం రద్దు చేయాలనే భావాన్ని రాష్ట్ర ప్రజలలో కలిగించేందుకు షేక్ అబ్దుల్లా ఇటీవల చేసిన ప్రసంగాలను దృష్టిలో వుంచుకొని అయన పై విషయం చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్‌ను రద్దు చేస్తే రాష్ట్రం భారత్ యూనియన్ నుండి విడిపోగలదని కూడా శ్రీ అబ్దుల్లా ప్రకటించారు.

షేక్ అబ్దుల్లా వృద్ధిలోకి దళచుకున్న పొరపాటు అవగాహనను ఈ వివరణ తొలగించ గలదన్న ఆశాభావాన్ని ఆ ప్రతినిధి వ్యక్తం చేశాడు.

రాజకీయవర్గాలలో ఆందోళన

భారత్ యూనియన్ నుండి జమ్ముకాశ్మీర్ విడిపోగలదని ఇటీవల షేక్ అబ్దుల్లా చేసిన ప్రకటన వల్ల యిక్కడి రాజకీయ వర్గాలు ఆందోళనను, ఆసంతృప్తిని వ్యక్తం చేశాయి.

అబ్దుల్లా రాష్ట్రంలో ఎన్నికలసందర్భంగా మతతత్వాన్ని రెచ్చగొట్టబడిందని జమ్ముజనతా పార్టీ విభాగం ప్రకటించింది.

రాష్ట్రం విడిపోతుందని చేసే ప్రకటన ను సహించబోమని అబ్దుల్లాకు స్పష్టీకరించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర గవర్నర్‌ను కోరింది.

రాజ్యాంగంలోని ఈ ఆర్టికల్‌పై షేక్ అబ్దుల్లాతో పోటీ పడవద్దని, ఆర్థిక సమస్యల పైననే ఎన్నికలలో పోటీ చేయాలని జనతా పార్టీ నాయకులను కోరింది.

తారాపూర్‌కు యురేనియం ఇంధనం

కార్టర్ అనుమతి

న్యూయార్క్, మే 25

భారత్‌లోని తారాపూర్ విద్యుత్ కేంద్రానికి అవసరమయిన యురేనియం ఇంధనం సప్లయిని అనుమతించాలని అమెరికా అధ్యక్షుడు కార్టర్ నిర్ణయించాడు. దీని సప్లయికి విధించిన షరతులను భారత్‌కు చేరుస్తున్నట్లు అమెరికా రాయబారి రాల్ఫ్ ఎఫ్. గోహీన్ భారత ప్రభుత్వానికి తెలుపుతారని బాంబే బదులుతున్నది.

సన్నందు టన్నుల యురేనియం ఇంధనం ఎన్నడో సప్లయి కావలసి వుంది. తారాపూర్ కేంద్రం మూతపడకుండా వుండేందుకు, నూతన ప్రభుత్వాన్ని ప్రోత్సహించేందుకు కార్టర్ ఈ నిర్ణయం తీసుకున్నారని అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఎన్నికల ప్రచారంలో కొత్త మలుపు

మద్రాసు, మే 25

మద్రాసు నగరంలో నేడు ఒక వైపు నియాన్ లైట్ల తళుకు బెళుకులు, లౌడ్ స్పీకర్ల రొదల మధ్య ఎన్నికల ప్రచారం సాగుతుండగా మరోవైపు పీదర్లు, జాపీగ తమ యిండ్లలో కూర్చొని రేడియో, టెలివిజన్లలో రాజకీయ వాయకుల అభిప్రాయాలను సావకాశంగా వినే సౌకర్యం ప్రత్యేకమంగా అభ్యమైంది

రేడియో, టెలివిజన్లద్వారా తమ అభిప్రాయాలను ప్రజలముందు పెట్టాలని రాజకీయపార్టీలమధ్య జరిగిన ఒప్పందం వల్ల మొదటి అవకాశం వేర్పాటి భారత కమ్యూనిస్టుపార్టీకి అభించింది ఈ అవకాశాన్ని రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ పి మాణిక్యం వినియోగించుకున్నారు.

మారుతీ సంస్థలపై సి. బి. ఐ. దాడులు

న్యూఢిల్లీ, మే 25

కేంద్ర నేరపరిశోధక శాఖ అధికారులు (సి. బి. ఐ.) నేడు ఒకేసారి మారుతీ సంస్థలో సహా ఢిల్లీ, హర్యానా, కలకత్తా, అహ్మదాబాదులలోని పలు భవనాలపై దాడి చేసి లావాదేవీలకు సంబంధించిన పలువత్రాలను స్వాధీనం చేసుకున్నాయి.

మూడు మారుతీ సంస్థలు, దాని డైరెక్టర్లు కొందరు ప్రభుత్వ సీనియర్ అధికారులకు వ్యతిరేకంగా అవినీతి కేసుల రిజిష్టరు చేసిన అనంతరం ఈ సోదాలు ప్రారంభమయ్యాయి. ఈ కేసులకు సంబంధించిన ప్రభుత్వసీనియర్ అధికారులలో ఢిల్లీ రవాణా కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ యు. ఎస్. శ్రీవాస్తవ, హర్యానా, ఇతర రాష్ట్రాల కమిషన్ సీనియర్ అధికారులు కొందరున్నారు.

ఇక మారుతీ సంస్థలలో మారుతీ టెక్నికల్ సర్వీసెస్, మారుతీ హెవీ వెహికల్స్, మారుతీ లిమిటెడ్‌లు కేసులలో వున్నాయి. అవినీతి విరోధక శాఖ, భారత కేంద్ర పరిధిలోని విజిలెన్స్ కమిషన్ రిపోర్టు ఆధారంగా కేసులు నమోదయ్యాయి. మారుతీ సంస్థలు మోసం, నమ్మకద్రోహం చేశాయనేది ఆరోపణ. నేటివాడిలో మారుతీ సంస్థలు, ప్రభుత్వ సంస్థలమధ్య జరిగిన లావాదేవీలకు సంబంధించిన పత్రాలు లభించాయి.

రెండు పోలీసు వాహనాల దగ్ధం

తిరువనంతపురం, మే 25

ప్రతిపక్షాలకు చెందిన విద్యార్థులు, యువకులు నేడు సంయుక్తంగా జరిపిన ప్రదర్శన రెండు పోలీసు వాహనాలను దగ్ధం చేయడంతో హింసాత్మకంగా ముగిసింది.

ప్రదర్శకులు బహిరంగసభ నిమిత్తం మైదానంలో గుమిగూడి అక్కడగల పోలీస్ వాహనాలపై అకస్మాత్తుగా రాళ్లు విసిరారని, కొన్ని వాహనాలను అక్కడినుండి తరలించడం జరిగిందని. ప్రదర్శకులు ఈ లోగా రెండు వాహనాలను తత్రిందులుగా పడవేసి నిప్పంటించారని పోలీసులు గాలిలో లాఠీలను త్రిప్పుతూ ప్రదర్శకులను చెదరగొట్టారు. పరిస్థితి అదుపులో వుందని తెలియచేస్తూ,

సామాజిక ఆర్థిక ప్రగతికి కమ్యూనిస్టుపార్టీ కృషి

మద్రాసు టెలివిజన్‌లో రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ మాణిక్యం ఎన్నికల ప్రసంగం

మద్రాసు, మే 25

రాష్ట్ర ప్రజల సామాజిక ఆర్థిక ప్రగతికి తమ పార్టీ కృషి చేస్తుందని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ పి. మాణిక్యం నేడు మద్రాసు టెలివిజన్, రేడియోలలో చేసిన ఎన్నికల ప్రసంగంలో రాష్ట్ర ప్రజలకు హామీ యిచ్చారు.

ఈ లక్ష్యసాధనకు "ప్రగతిశీల సంఘటన" రూపొందించిన 25 అంశాల కార్యక్రమాన్ని ఓటర్లు ముందుంచుతూ, తమ సంఘటన అధికారంలోకి వస్తే ఈ కార్యక్రమాన్ని సత్వరమైన సమర్థవంతమైన పరిపాలనను ఏర్పాటుచేసి ముమ్మరంగా అమలు జరుపుతుందన్నారు.

ఈ ఎన్నికలలో భారత కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసు, రివల్లిక్ పార్టీలు (గతాయి) ఐక్యంగా పోటీ చేస్తున్నాయి.

తమ సంఘటన జీవితావసర వస్తువుల ధరలను స్థిరీకరిస్తుందని, రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేస్తుందని, అన్ని గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పిస్తుందని. వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తులను పెంచుకుందని ఉద్యోగావకాశాలను పెంచుతుందని, గ్రామస్థులకు వైద్య సౌకర్యాలు కల్పిస్తుందని చెప్పారు.

ఈ సంస్కరణలు బట్టాలన్నింటినీ అమలు జరుపుకుందనీ, మైనారిటీలకు సమాన హక్కుల హామీకల్పిస్తుందని శ్రీ మాణిక్యం తమ ప్రసంగంలో వివరించాడు.

మూడవ చేతన సంఘ నియామకం, కరువుభత్యం, నిర్బంధ రిటైర్మెంటు తదితర రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమస్యలకు న్యాయం చేకూర్చుతామని ఆయన అన్నారు.

ఉమ్మడి కార్యక్రమం అమలులో కాంగ్రెస్ కమ్యూనిస్టుపార్టీలకు స్పష్టమైన విధానం, పట్టుదల వుందని అందుకు విజయ సంకేతంగా నడుస్తున్న కేరళ అధికార సంఘటనను ఆయన ఉదహరించారు.

పాక్ సంక్షోభానికి పరిష్కారం సిద్ధం

ఇస్లామాబాద్, మే 25

పాకిస్తాన్ సంక్షోభానికి పరిష్కారం సిద్ధంగా వుందని పాకిస్తాన్ విముక్తిసంస్థ (పి. యల్. ఓ.) ప్రత్యేక రాయబారి తెలియచేశాడు.

శ్రీమతి గాంధిచే యు.పి.లో ఎన్నికల ప్రచారం

లక్నో, మే 25

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఎన్నికల ప్రచారానికి మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పర్యటిస్తానని హామీ యిచ్చారు.

రాష్ట్ర లెజిస్లేటర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ లోకపాల్ త్రిపాఠీ పత్రికల వారికి తెలిపారు. రాష్ట్రం నుండి ఇటీవల శ్రీమతి గాంధివద్దకు వెళ్ళిన ప్రతినిధి వర్గానికి ఆమె పై హామీ యిచ్చారు.

శ్రీ ఆగా అహమ్మద్ జనతా పార్టీకి రాజీనామా

శ్రీనగర్, మే 25

జనతాపార్టీకి తన కోడ్పాటును ఉపసంహరించుకుంటున్నట్లు పార్లమెంటు మాజీ సభ్యులు శ్రీ ఆగా సయ్యద్ అహమ్మద్ ప్రకటించారు. తాను ఆ పార్టీలో వున్న కొద్ది రోజుల్లో పూర్తి భ్రమలు తొలగిపోయాయన్నారు.

కాంగ్రెస్ సోషలిస్టుపోరంలో ముఖ్యులుగా వున్న శ్రీ ఆగా ఇటీవలనే కాంగ్రెసుకు వైదొలిగారు.

ఆయన నేడిచ్చిన ప్రకటనలో, తాను అధికారం లాంఛనప్రాయంగా జనతాపార్టీలో చేరానని. అయితే ఆ పార్టీవల్ల భ్రమలు తొలగిపోయాయని తెలిపారు.

ప్రస్తుతం తాను ఏపార్టీలోను చేరకుండా సోషలిజం, సెక్యులరిజం, ప్రజాస్వామ్యం కొరకు పాటుపడే శక్తుల ఐక్యత కొరకు కృషి చేస్తానని చెప్పారు.

కొత్తగూడెం, మే 25

టౌన్‌లోని ఒక పోలీసు స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్‌ను రూ 2,300కొంగరనానికి సంబంధించినకేసు సందర్భంగా స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేటి జ్యూడీషియల్ కస్టడీకి పంపారు.

1952 విశాలాంధ్ర 1977

చరిత్రాత్మక పత్రికలు

రజతోత్సవ ప్రాంగణాల్లో

శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన

శ్రీశైలం, జులై 24

శ్రీశైలం ప్రాజెక్టు ఒక్క ఆంధ్ర దేశానికే కాక యావద్భారతానికే ఉపయోగపడే పథకమని ప్రధాని నెహ్రూ నేటి మధ్యాహ్నం యిక్కడ శ్రీశైలం జల విద్యుత్ పథకానికి శంకుస్థాపనచేస్తూ అన్నారు. ఈ ప్రాజెక్టు వలన అత్యధిక పరిణామాలు కలుగుతాయని తనకు నమ్మకం కలిగినందునే ఈ శంకుస్థాపనకు అంగీకరించానని, నీటి ప్రవాహంపై తమ విధానాలను విధిగ రాష్ట్రాలు దేశ ప్రయోజనాల దృష్ట్యా సరిచేసుకోవలెనని కూడా శ్రీ నెహ్రూ తెలియ చేశాడు.

ఈ ప్రాజెక్టుకు మొత్తం 42 కోట్ల ఖర్చు అవుతుంది.

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో ఇలా అన్నారు.

"జాతీయ ప్రాముఖ్యం గల ప్రాజెక్టులు నిర్మించుకొనే ముందు క్రిందినదానా అంశాలు పరిశీలించాలి. రాష్ట్రాల వివాదాలపరిష్కారానికి మధ్యలో నిలిచిపోయిన ప్రాజెక్టు లేవీ, నదీ జలాలకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తి వినియోగంలోనికి తేగలవు అని ఆలోచించాలి. ఈ అంశాలన్నీ శ్రీశైలం ప్రాజెక్టు నెరవేరుస్తున్నది. నాకు తెలిసినమటుకు ఇతర రాష్ట్రాలు యీనదీ జలాలను చాలా కాలం వరకు వినియోగించుకోలేవు.

ప్రధాని ఉత్సవ వేదికపై అమర్చిన ఒక మీటను నొక్కగానే డాం నిర్మాణ స్థలంలో పెద్ద పెద్ద క్రేనులు ధ్వనులు విన్పించాయి

ఈ ప్రారంభోత్సవానికి ముట్టు ప్రక్కల ప్రాంతాలనుండి 10 వేలమందికి పై

హిమాచల్ ప్రదేశ్‌లో 6 ముఖా ముఖి పోటీలు

సిమ్లా, మే 26

68 మంది సభ్యులుండే హిమాచల్ ప్రదేశ్ శాసనసభకు జరుగనున్న ఎన్నికలలో ఆరు ముఖా ముఖి పోటీలు, 15 ముక్కోణపు పోటీలు జరుగుతున్నాయి.

మిగతా నియోజక వర్గాలలో బహుముఖ పోటీ జరుగుతుంది. మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌లాల్ కోట్వాల్ నియోజక వర్గంలో ఎనిమిది మంది నుండి పోటీ ఎదుర్కొంటున్నారు. ఆయన స్వతంత్రుడుగా రాష్ట్ర జనతా పక్ష మాజీ అధ్యక్షులు శ్రీ గుమ్మనసింగ్ వున్నారు. శ్రీ సింగ్ జనతాపార్టీ టిక్కెట్టు లభించకపోవటంతో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టుకార్పొరేషన్

[50] ఫారం S. T. U.

స్కీము నెం. 349/77

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315వ రూలు)

పవర్డ్‌వంతమైన, యుక్తమైన, లాభసాటియైన సక్రమమైన పద్ధతులలో సమన్వయీకృతమైన రోడ్డు రవాణా సర్వీసు కలగజేసే ప్రయోజనం దృష్ట్యా ప్రజా ప్రయోజనాలకు అవసరమైనట్లుగా ఈ క్రింది షెడ్యూలు I లో తెలియజేయబడిన ఏరియా / రూటుకు సంబంధించిన రోడ్ ట్రాన్స్‌పోర్టు సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నడిపి నిర్వహించాలని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయపడుతున్నది.

షెడ్యూలు II క్రింద తెలియజేయబడినట్లుగా ఇందు నిమిత్తం రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకాన్ని తయారు చేసింది. ప్రజలకు తెలియ జేసేందుకు వీలుగా 1939 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 68సి లో కోరినట్లుగా ఈ పథకాన్ని ఈ క్రింద తెలియజేస్తున్నాం.

షెడ్యూలు I

1. సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేక రూటు. ఎ) కవిగిరి - అద్దంకి బి) అద్దంకి - ఆరెళ్ళపాడు

షెడ్యూలు II

1. రూటు [బయలుదేరు కేంద్రం మరియు అక్కడినుండి ప్రధాన ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవుతో రూట్ల యొక్క పేర్లు] ఎ) కవిగిరి-అద్దంకి (వయా ఆరెళ్ళపాడు, బండవెలిగొండ, యెర్లాపాలెం, జ్ఞానేశ్వరపురం, వెంకటాపురం (92 కి.మీ.) బి) అద్దంకి-ఆరెళ్ళపాడు వయా వెంకటాపురం, జ్ఞానేశ్వరపురం, యెర్లాపాలెం, బండవెలిగొండ (53 కి.మీ.)

2. ఏరియా బయలుదేరు కేంద్రాలు మరియు అక్కడినుండి ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవుతో రూట్ల యొక్క పేర్లు — మొత్తం సర్వీసు లేక మొత్తం సర్వీసు లేక రెండూనా.

3. పథకం సర్వీసా లేక మొత్తం సర్వీసా లేక రెండూనా.

4. పూర్తిగా లేదా పాక్షికంగాగాని లేదా ఇతర్లకు ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క రూటులో నడపదలచిన గరిష్ట మరియు కనిష్ట వాహనముల సంఖ్య. [ఎ] గరిష్ట సంఖ్య [బి] కనిష్ట సంఖ్య [సి] టైపు [డి] సీటింగ్ కెపాసిటీ

5. పూర్తిగా లేదా పాక్షికంగాగాని లేదా ఇతర్లకు ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోను నడుపదలచిన గరిష్ట మరియు కనిష్ట ట్రిప్పుల సంఖ్య.

6. ప్రత్యేక సందర్భాలలో పథకానికి వీలుగాను సర్వీసు నిర్వహణలో రిజర్వులో వుంచ వలసిన వాహనాల సంఖ్య.

7. వాహనాలకు హాల్టింగ్ నిర్వహణ మరియు సుస్థితులకు చేయదలచిన ఏర్పాట్లు.

8. ప్రయాణీకుల సౌకర్యానికి సౌకర్యానికి చేయదలచిన ఏర్పాట్లు.

9. రూటులో సర్వీసులకు సంబంధించిన పైంటబిలిటీ పథకాన్ని ప్రదర్శించ వలసిన స్థానాలు మరియు హాల్టింగ్‌లకు చేయదలచిన ఏర్పాట్లు

10. ప్రయాణీకులు అడవంగా సామాగిని తీసుకు వెళ్ళటానికి అనుమతించాలని సంకల్పించ బడిందా?

11. రాష్ట్ర రవాణాసంస్థ సర్వీసులు పాలని అతిక్రమించే ఏ యితర సమాచారమైనా.

	ఎ రూటు	బి రూటు
గరిష్ట సంఖ్య :	2	2
కనిష్ట సంఖ్య :	1	1

మొత్తం సర్వీసు లేక పథకం లేక రెండూనా. పథకంలో షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం సంఖ్యలో 12½% రిజర్వుగా వుంచబడును.

ప్రస్తుత మున్న మరియు ఉద్దేశింపబడిన ఎ. పి. ఎస్ ఆర్ టి సి. డిపోలు హాల్టింగ్ నిర్వహణ మరియు వాహనాల మన్నిక్కత్తి సౌకర్యాలను సమకూరుస్తాయి.

ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్ స్టేషన్లు మరియు దారిప్రక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడినది. దీనికి అదనంగా వేసవికాలంలో ముఖ్యమైన ప్రదేశాలలో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయటానికి సంకల్పించబడినది.

బస్ స్టేషన్‌లు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాల వద్ద టైమ్ టేబుల్ బోర్డులు ప్రదర్శించబడతాయి.

ప్రయాణీకులకు మరియు వారి వ్యక్తిగత లగేజీకి అదనంగా బార్తా వస్తువులపార్సిళ్ళు వ్యక్తులు వెంటరాని పార్సిళ్ళు మరియు పోస్టల్ మెయిల్ సంచులు అనుమతించ బడతాయి.

(సం.) ఆర్ ప్రభాకరరావు,
హోదా : జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,
(రాష్ట్ర రవాణా సంస్థ)

ముషీరాబాదు,
హైదరాబాదు 20.
తే. 7-5-77.

నోట్ : స్కీము దిగువ వాటికి వర్తించదు.

1. ప్రతిపాదించబడిన రూటుమీద 8 కిలోమీటర్ల దూరమునకు మించనటువంటి రూటు లేక రూట్లకు సంబంధించి ప్రస్తుత స్టేజి క్యారేజి పర్మిట్లున్నవారు.



పశ్చిమాసియా, ఉత్తర, తూర్పు ఆఫ్రికా, పశ్చిమయూరప్ రేవులకు సుహృద్భావ పర్యటనకై బయలుదేరిన భారత నిర్మిత యుద్ధ నౌక ఐ. ఎన్. ఎస్. ఉదయగిరి

అనంతపురం తాలూకాలో నిర్బంధంగా భూముల వేలాలు ! జప్తులు !

(విశాలాంధ్ర విలేకరి)

అనంతపురం, మే 25

అనంతపురం తాలూకాలో రెండేళ్ళుగా వంటవండిన రూపురేఖలైనా లేవు వ్యవసాయ కార్మికులు వలసలు పోయారు. ఎక్కడుంకు గిడ్డిలేదు. బావులు ఎండిపోయి. కొత్తగా బావులు తవ్వించుకునే శక్తిలేక మంది వీళ్ళకు అలమటిస్తున్నారు.

కానీ, రైతుల ఆర్తనాదాలను వినిపించుకోకుండా ఎక్కడిహామీనా, ప్రత్యేకించి మే నెలలో తాలూకా అంతటా భూమితనఖాదారి జప్తులే సాక్షాత్కరిస్తున్నాయి

ఈ నెలలనే దాదాపు 11 గ్రామాల్లో రైతుల భూములు వేలం వేసినారు. వింగనపల్లి ఏర్కా, జలాలపురం, సోదనపల్లి పెద్దు నర్సాపురం ఎల్లనపల్లి అనంతపురం ఏర్కా, రేకులకుంట, నస్సినేకుంట కక్కలపల్లి బుక్కచెర్ల, తోపుదుర్తి బుక్కచెర్ల ఏర్కా) వరిమిడ్డి నార్సు అనే ఏర్కా) వగైరా 11 గ్రామాల్లో పేలాలు జరిగిపోయినాయి మే నెల 25 తేదీ నుండి పోలీసు బందోబస్తుతో గ్రామాలకు జీపులు వెళ్ళాయని బ్యాంకు అధికారులు చెబుతున్నారు

చియ్యేడు క్రిష్ణంరెడ్డిపల్లి కందుకూరు వగైరా అనేక గ్రామాల్లో బావులు ఎండిపోయి తాగుటకు నీళ్ళు బిందు కట్టుకొనివెళ్ళాలి మూడు బావులనుంచి తెచ్చుకొంటున్నారు. చియ్యేడు గ్రామంలో 150 బావుల్లో దాదాపు 40,50 బావులు ఎండి పోయినాయి పైరు పెట్టలేదు. చేద బావులు 16 ఎండిపట్టి అగుపిస్తున్నాయి.

బుక్కచెర్ల ఏర్కాలో 7 ఎండ్లుగా వర్షం సరిగా పడలేదంటే అతిశయోక్తి కాదు వసన రంగమ్మపేట, నయాలేడు వగైరా గ్రామాల్లో ఎండిపోయిన బావులు, ఆయిల్ మిషన్‌లు ఎవిలేక పూర్తి పడివున్న స్థితిలో వున్నాయి. వసులేక వస్తువులతో పాటు, పంపిణీలను చిరిగిపోయిన గుడ్డతో పేదవాళ్ళు ప్రత్యక్ష మవుతున్నారు.

రైతులు, సాధారణ దళిత రైతులు, కర్షకులు వారు కాపిలు త్రాగడం మానేశారు ఎవ్వరి యిండ్లలో ఒక పల్లి ధాన్యం అగుపించనంటే ఆశ్చర్యం లేదు కొద్దిలో పశువుల గడ్డివాములు ఒకవైపు సర్వకాలాలుగా అగుపించే దృశ్యాలు ఈరోజు పశువులు మేతలేదు. పశువులు బక్కచిక్కిపోతున్నాయి

ఇంత పోరకలి తాలూకా అంతటా తాండవిస్తున్నదని తానసనట్యులకు, ముఖ్యమంత్రికి, జిల్లా అధికారులుకూడా తెలిపినా, అసలు తనబ్యాంకు పిర్యాదీ "ఉద్యోగులుగా యీ విధి నిర్వహించడం మాకు బాధాకరంగా వుంది, రైతు ఇండ్లలో దారిడు గింజల్లేవు. అనేక గ్రామాల్లో మంచినీళ్ళ లేవు అయినా యిది మా విధి" అంటూ చేయలేకచేస్తున్న తమనిర్వహణాలు రైతుల్ని సామాన్యాన్ని కృంగదీస్తున్నాయి.

గత సంవత్సరం అసెంబ్లీలో రాష్ట్రరైతు నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావుకు "ఇక జప్తులు వగైరా చెయ్యం, జాగ్రత్తగానే నడుచుకుంటామని ముఖ్యమంత్రి హామీ యిచ్చినప్పటికీ బ్యాంకు మర్చిపోయిందో, ప్రభుత్వానికి గుర్తు లేదో — చెప్పనలవి కాకుండా నిర్బంధాలు సాగుతున్నాయి.

ఏది ఏమైనా ఈ సంవత్సరం వందలు వందేదాకా ఇలాంటి అహాయిత్యాలకు ప్రభుత్వం పూనుకోవద్దని, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు కనీస మానవతా దృష్టితో నైనా యీ దారుణాలకు వ్యవస్థ చెప్పేలా లక్షణమే చర్య తీసుకోవాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎన్. వెంకటనాయుడు, వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ పూలవుంట సంజీవులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

యువజన సమాఖ్య వాయకుని వినతి

అనంతపురం తాలూకా కందుకూరు గ్రామంలో కొన్ని రోజులుగా అన్ని బావులు ఎండిపోయాయి. మొత్తం 38 నర్సీలు ఉండగా, 38 బావుల మోటార్లు యిండ్లలో వుంచుకొని దిక్కుతోచని స్థితిలో రైతులున్నారు బావులు త్రవ్వితే కాని నీళ్ళు పడే స్థితి లేదు. కరువువల్ల డబ్బు లేకపోవడం బావులు త్రవ్వించుకోడానికి శక్తిలేక అలమటిస్తున్నారు ప్రభుత్వం వీరికి తగిన సహాయం చేసి రైతులను ఆదుకోవాలని విద్యార్థి సమితి రాష్ట్రీయ సమన్వయ సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

ఉత్సాహపూరిత వాతావరణంలో బ్యాంక్ ఉద్యోగుల మహాసభ

కర్నూలు, మే 25

ఆంధ్ర ప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ మహాసభ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన 1500 మంది ప్రతినిధులతో నిన్న యిక్కడ ఊరేగింపు జరిగింది

ఈ ప్రదర్శనలో ప్రతినిధులతో పాటు, పరిశీలకులు, స్థానిక బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు ప్రదర్శనగా వీరందరు మహాసభ జరిగే మునిసిపల్ స్కూలు ఆవరణకు చేరుకున్నారు.

మహాసభకు ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ అధ్యక్షత వహించారు వేదికపై అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. ప్రభాకర్, కార్యనిర్వాహక సభ్యులు శ్రీ కె మాదన్న ఆహ్వానసంఘం అధ్యక్షులు శ్రీ యం సుబ్బారెడ్డి ఆసీనులయ్యారు

ఆహ్వాన సంఘం తరపున శ్రీ మాదన్న స్వాగతోపన్యాసమిస్తూ బ్యాంకు ఉద్యోగుల, ప్రజల ప్రయోజనాల పరిరక్షణకు ఫెడరేషన్ నిర్వహిస్తున్న పోరాటం ప్రశంసించారు. బ్యాంకింగ్ రుణ విధానంలో మార్పులు తీసుకు వచ్చేందుకుగాను ప్రజలు, బ్యాంకు ఉద్యోగులు కలిసి బ్యాంకింగ్ పరిక్రమపై ఒత్తిడి తీసుకురావలసి వుందన్నారు.

ప్రాధాన్యత రంగానికి బ్యాంకు అందచేస్తున్న రుణ సహాయం కేవలం నామమాత్రంగా వున్నదని పేర్కొన్నారు. వాణిజ్య బ్యాంకులు, సహకార కేంద్ర బ్యాంకులలో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాల హెచ్చింపు డిమాండ్‌లు 1973నుండి అపరిష్కృతంగానే వున్నాయన్నారు.

ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ అధ్యక్షోపన్యాసమిస్తూ బ్యాంకు ఉద్యోగులు తమ హక్కుల సాధనకు సమైక్య పోరాటాలు నిర్వహించవలసిన అవసరాలను నొక్కి చెప్పారు. (డాక్టర్ రాజబహదూర్ గౌడ్ అధ్యక్షోపన్యాసాన్ని నిన్ననే ప్రచురించడం జరిగింది—సం॥)

ప్రభాకర్ విమర్శ

తర్వాత శ్రీ ప్రభాకర్ ప్రసంగిస్తూ వేతనాలు పెరిగినందునే ధరలు పెరుగుతున్నాయనే కాలంచెల్లిన సిద్ధాంతాన్ని నిరసంగా విమర్శించారు.

ఇటువంటి అనవసర్య సిద్ధాంతానికి భారత దేశంలో స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు.

దేశ ఆదాయంలో వేతనాల భాగం 10 శాతం మాత్రమే వున్నదని, నిర్బంధపొదుపు పథకం వున్నప్పటికి ధరలు పెరిగిన విషయాన్ని దృష్టిలో వుంచుకోవాలని శ్రీ ప్రభాకర్ అన్నారు.

దేశంలో వస్తున్న రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ రెండు పార్టీల వ్యవస్థ ఏర్పాటు ఎంతో ప్రమాదకరమన్నారు. ఇటువంటి వ్యవస్థ ఏర్పడితే గుత్తపెట్టుబడిదారులు, పెట్టుబడిదారులు పరిపాలించే ప్రభుత్వంలో వుంటారని ఆయన హెచ్చరించారు

అత్యవసర పరిస్థితికాలంలో ప్రభుత్వ ప్రోద్బలంతో అనేక కొత్త యూనియన్లు వెలిశాయి ఈ కాలంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని కావాలని అణచివేయడం జరిగిందని చెప్పారు

పరిమిత ధరల సూచిక దాదాపు పరిశీలనలోనూ కేంద్ర ఆర్థిక మంత్రి ఇటీవల చేసిన ప్రకటనను విమర్శించారు

ఎన్నికల ముందు తోసిసిన బాయిదా పడిన వేతనంగా ప్రకటించిన జనతా పార్టీ యీ రు అధికారంలోకి వచ్చిన తర్వాత నోరుమెదపక పోవటంతట్ల విస్మయాన్ని ప్రకటించారు జాతీయ వేతన విధానం కేవలం వేతన స్తంభన మినహా మరొకటి కాదని అయనన్నారు.

ప్రభుత్వ ఆదేశ ప్రకారం కొద్దిగా మెయిన్ వేతనాలు వస్తున్నవారి వేతనాలు విలువ చేయ లేకుండున్నారని చెప్పారు

సామాన్య ప్రజల అవసరాలు తీర్చే విధంగా బ్యాంకింగ్ విధానాలు మార్చుకొనుటకు ఉద్యోగులు పోరాడుతారని ప్రకటించారు సహకార బ్యాంక్ ఉద్యోగుల ఉద్యమంలో ఫెడరేషన్ పాత్రను ఆయన ప్రశంసించారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ యం సుబ్బారెడ్డి మాట్లాడుతూ మొత్తం బ్యాంకుల జాతీయం చేయాలన్నారు. మహాసభ విజయాన్ని కాంక్షిస్తూ పలు ప్రాంతాలనుండి వచ్చిన సందేశాలను ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ వి. సత్యనారాయణ చదివారు.

ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. సుందరరావు ఫెడరేషన్ కార్యకలాపాలపై నివేదికను సమర్పించారు.

